# పరదాలు

కథ

**టి.వి.ఎస్.రామానుజరావు**

"హాయ్!" సీట్లోకి మానస రావడం గమనించి పలకరించింది మౌనిక. మానస 'హాయ్' అంటూ పలకరించి తన సీట్లో కూర్చుంది.

"హలో, ఏమిటంత డల్‌గా ఉన్నావు? ఇంట్లో అయ్యగారి అలక పాన్పా, లేక నువ్వే అలిగావా?" నవ్వుతూ అడిగింది మౌనిక.

"నా బతుక్కి అదొక్కటే తక్కువ" అంది మానస నీరసంగా.

"ఏమిటోయ్, ఏమైందిప్పుడు నీ బతుక్కి?" అడిగింది మౌనిక.

"ష్, ఇటే చూస్తున్నాడు గుడ్లగూబ గోవిందం!" అంటూ టాపిక్ కట్ చెయ్యబోయింది మానస.

"వాడొక చంటాడు! వాడ్ని పట్టించుకోకు" అంటూ సుతారంగా పెదవులకి లిప్‌స్టిక్ అద్దుకుంది మౌనిక.

"చంటాడా! అరవై ఏళ్లుంటాయి!" పళ్లు నూరింది మానస.

"కనకనే చంటాడన్నాను. చొంగ కారుస్తుంటాడుగా" అంది మౌనిక.

మానస నవ్వింది. కాసేపు ఆఫీసు పనిలో పడి ఇంటి చికాకులన్నీ మరిచిపోయింది.

లంచ్ టైంలో మానస, మౌనిక ఓ మూల టేబుల్ చూసి కూర్చున్నారు.


"ఇప్పుడు చెప్పు. మీ శ్రీవారి అలక ఏమిటో?" అడిగింది మౌనిక.

ఒక క్షణం నిట్టూర్చింది మానస. పొద్దున్నే లేచి పిల్లలను లేవగొట్టి, వాళ్లను స్కూళ్లకు తయారుచేసి, మరోపక్క వంట చేసుకుంటూ, పిల్లలకు, భర్తకు టిఫిన్లు పెట్టి క్యారేజ్‌లు సర్దిపంపడం. రోజూ ఒక యాగమే. భర్త బయల్దేరే వేళకు తను నాలుగు మెతుకులు తిని, బాక్సు సర్దుకుని తయారైతే, ఆయన తన స్కూటర్‌పై సగం దూరం తీసుకు వెడతాడు. ఆ తర్వాత బస్సు కోసం వెయిటింగు, తన ఆఫీసు వైపు వెళ్లే బస్సెక్కి, ఆఫీసుకు చేరడంతో ఆ పూట తపస్సు ఫలించినట్టే. ఈ రొటీన్‌లో ఎక్కడ పది నిముషాలు తేడా వచ్చినా సైకిల్ అంతా లేటవుతుంది. అంతేకాదు, వాళ్లు చేసే ఆలస్యానికి కూడా తనే కారణమంటారు. మరో పక్క ఆఫీసులో లేటయితే మేనేజరుతో చివాట్లు తప్పవు. ఆపై సూపర్‌వైజరు గోవిందం వ్యంగ్యంగా మాట్లాడి చికాకు పెడతాడు.

"ఏమిటోయ్, విషయం చెప్పకుండా ఆలోచిస్తున్నావు?" అంది మౌనిక. మౌనిక, మానస కన్నా నాలుగేళ్లు పెద్ద. అందుకే పెద్దరికం ఒలకబోస్తుంది. మానస చెప్పడమా, ఒద్దా ని ఒక్క నిముషం ఆలోచించింది. అసలు నిన్నటి సంఘటన గుర్తొస్తే సిగ్గుగాను వుంది.

"నీకు తెల్సుగా మౌనికా! మా రవి గాడికి మొన్ననే పది ఏళ్లు వచ్చాయి. సుమనకింకా నాలుగేళ్లు. అసలు పెళ్లయినాక మేం పట్టుమని ఓ సంవత్సరం కూడా ఎంజాయ్ చేయలేదు. పెళ్లయిందో లేదో ఉద్యోగం వచ్చింది. అంతా అదృష్టవంతురాలివన్నారు. సంవత్సరం తిరిగేసరికి రవి పుట్టుకొచ్చాడు. ఒక నాలుగేళ్లు ప్లానింగ్ పాటించాం. ఆ తర్వాత సుమన. ఇంట్లో అత్తమామలు,





ఓ పక్క ఉద్యోగం, మరోపక్క వంటావార్పు, పిల్లల స్కూళ్లు అసలు జీవితంలో సుఖం అన్నది లేకుండా పోయింది" నిట్టూర్చింది మానస.

"ఏం మీవారేమయినా సెకండ్ సెటప్ వగైరా.." కొంటెగా అడిగింది మౌనిక.

"ఛ...ఛ! అలాంటిదేం లేదు! కానీ ఈమధ్య చిరాకులు, కోపతాపాలు ఎక్కువైనాయి" నణిగింది మానస.

"ఏం మరీ అంత దూరం పెడుతున్నావా?" అడిగింది మౌనిక.

"నీకు తెలీంది కాదుగా మౌనికా! మాది టూబెడ్ రూమ్ ఫ్లాటు. ఓ బెడ్‌రూములో మా మామగారూ, అత్తగారూ పడుకుంటారు. మాస్టర్ బెడ్‌రూమ్‌లో రెండు సింగిల్ కాట్లు దగ్గరగా జరిపి నేను, ఆయనా, పిల్లలు అంతా సర్దుకుంటాము. పగలల్లా అలసిపోయి మళ్లీ రాత్రి ఇంటి పని, వంటావార్పు, అందరి భోజనాలు అయ్యాక బెడ్‌రూముకు చేరేసరికి పదకొండు గంటలు దాటుతుంది. ఊహ తెలుస్తున్న పిల్లాడిని పక్కన పడుకోపెట్టుకుని ఆయన ముద్దూముచ్చట తీర్చడం నా వల్ల కావడంలేదు" అంది మానస రెండు చేతుల్లో మొహం దాచుకుని.

"ఏయ్! అసలేం జరిగిందో చెప్పవోయ్!" అడిగింది మౌనిక.

మానస తలెత్తలేదు. అసలు నిన్న జరిగిన సంఘటన తలుచుకుంటేనే సిగ్గేస్తోంది. ఆయ

నకైతే చీమకుట్టినట్లు కూడా లేదు. పైగా చిరాకు పడడం, విసుక్కోవడం ఎక్కువైనాయి. మౌనిక బల వంతం మీద నెమ్మదిగా నిన్నటి కథ అంతా చెప్పింది.

రాత్రి పిల్లలిద్దరూ నిద్రపోయారో లేదో భర్త పిలవ డంతో "హుష్, కాసేపాగండి" అని తను హెచ్చరిం చింది. కాసేపు చూసి, పిల్లలిద్దరూ నిద్రపోయారని నిర్ధా రించుకున్నాక రవిని పక్కకు జరిపి, తను భర్త పక్కకు చేరింది.

"ఏమండీ!" పిలిచింది మానస నెమ్మదిగా. శేఖరం అటుపక్కకి తిరిగి పలక్కపోవడంతో అతను అలిగాడని పిల్లలు నిన్ను వదిలి పడుకోరుగా!" కోపంగా అన్నాడు శేఖర్.

"మరి ఈ సమస్య తీరేదెలా?" అడిగింది నెమ్మదిగా.

"ఏముంది, నువ్వక్కడా, నేనిక్కడా!" విసురుగా అన్నాడు శేఖర్.

"సర్లెండి! ఇప్పుడు కూడా కోపం ఎందుకూ? నేను మీ పక్కనే ఉన్నాను గదా!" తీయగా అంది మానస.

ఆమె కంఠంలో తీయదనానికి మెత్తబడ్డాడు శేఖరం. భార్య వైపు తిరిగి అన్నాడు "ప్రతీరోజూ అలసి పోయి వస్తావు! ఆదివారాలు ఇంటెడు చాకిరీ పెట్టుకుం పిల్లల భవిష్యత్తు ఏం కావాలి? ఎంతమంది ఉద్యోగాలు లేక అలమటిస్తున్నారో తెల్సా? నీకు ఉద్యోగం రావడం మన అదృష్టం అనుకోవాలి. ఇలాంటివి మరీ పట్టించు కుని మనసు పాడుచేసుకోకు. మంచి సమయం వృథా చెయ్యకు" అంటూ ఆమెను దగ్గరకు తీసుకున్నాడు.

ఇంతలో చటుక్కున లేచి కూర్చున్నాడు రవి. "అమ్మా ఎక్కడున్నావు? ఓహో! నాన్నా, నువ్వూ ప్రేమించుకుంటున్నారా. ఇక్కడేమో చెల్లి పక్క తడిపేసి, నా లాగూ కూడా తడిపేసింది చూడు! నువ్వేమో అక్కడ ప్రేమలో పడిపోయావ్!" అన్నాడు బిగ్గరగా.



## ప్రియాంక-పావురం

ప్రియాంక చోప్రాకి పక్షులు, జంతువులన్నా బోల్డు ప్రేమని చెబుతూనే వుంటుంది. అలాగని ఆమె పూర్తి శాకాహారి మాత్రం కాదండోయ్. అడపాదడపా నాన్‌వెజ్ లాగిస్తూనే వుంటుందిట. ఈమధ్య ఫ్రాన్స్ వెళ్లిన ప్రియాంక అక్కడ ఓ హోటల్‌లో తినడానికని మెనూలో ఆకర్షణీయంగా కనిపించిన పేరు చూసి దాన్ని ఆర్డర్ చేసిందిట. తీరా ఆ ఐటమ్ తిన్నాక రుచి బాగానే అనిపించి ఇది ఏమిటి? దేంతో చేసారు? అని అడిగిందిట. ఇది పావురం మాంసంతో చేసింది మేడమ్ అని హోటల్‌వాలా చెప్పేసరికి ఒక్కసారిగా ఆమె మనసంతా వికలమైపోయింది. ఎంతకి నాన్‌వెజ్ తినేదాన్నయినా ఇలా పావురాన్ని తినడమా? అని తెగ వాపోయిందిట.

అర్థమైంది.

"ఏమండీ!" మళ్లీ పిలిచింది.

"ఏమిటీ?" కోపంగా ఇటు తిరిగి ప్రశ్నించాడు శేఖర్.

"మనం త్రీ బెడ్‌రూమ్ ఫ్లాట్ తీసుకుందామండీ!" అడిగింది.

"అదొక్కటే తక్కువైంది. హైద్రాబాద్ మహానగ రంలో అద్దెలెలా ఉంటున్నాయో తెల్సా? నా చేతికొచ్చే జీతం అద్దెకి సరిపోతుంది. నీ ఒక్క జీతంతో ఇల్లు గడు స్తుందా? పోనీ త్రీ బెడ్‌రూమ్ ఫ్లాటు తీసుకున్నా నీ టావు మనం సుఖపడేదెప్పుడూ? ముసలి వాళ్లం అయి నాకా?"

"నేను మటుకు బాధపడడం లేదా? ఏం చెయ్యను చెప్పండి. ఈ ఉద్యోగం లేకపోతే హాయిగా ఇంటి పట్టున ఉండి అన్నీ చూసుకునే దాన్ని. అటు ఆఫీసులోనూ, ఇటు ఇంట్లోనూ అవస్థ పడుతున్నాను. పోనీ ఉద్యోగం మానెయ్యనా?" ఆశగా అడిగింది.

"ఛా, అలా చిన్న చిన్న విషయాలకే ఉద్యోగం మానే స్తానంటావేం? కావాలంటే అమ్మని కాస్త వంట చూసు కోమను. అంతేగానీ, ఉద్యోగం మానేస్తే మనం, మన

శేఖర్‌కు పిచ్చి కోపం వచ్చింది. "నోర్మూయ్, వెధవా!" అంటూ రవి చెంప మీద కొట్టాడు. దిమ్మెరపో యిన రవి ఏడుస్తూ కూర్చున్నాడు. వాడి ఏడుపుకి సుమన నిద్రలేచి ఏడవడం మొదలుపెట్టింది.

"ఛీ, వెధవ సంత! వెధవ బ్రతుకు!" అంటూ శేఖరం లేచి హాల్లోకి వెళ్లిపోయాడు కోపంగా.


పిల్లలిద్దరూ ఏడుస్తుండటం వినిపించి అత్తగారు లేచి వచ్చింది.. "ఏమైంది?" అంటూ. మానస సిగ్గుతో ఆమె మొహంలోకి చూడలేకపోయింది. రవి ఆమెతో వెక్కుతూ ఏదో చెప్పబోయాడు. మానస వాడి నోరు

మూసి తొందరగా బాత్రూమ్‌కు తీసుకెళ్లింది. అక్కడ వాడి లాగు, చొక్కా విప్పించి వేరే లాగు చొక్కా తొడిగింది.

"మరేం లేదులెండి. అత్తయ్యా! మీరెళ్లి పడుకోండి" అంటూ అత్తగార్ని పంపించివేసింది. చంటిదాని బట్టలు మార్చి దాన్ని సముదాయించి, రబ్బరు గుడ్డ మీద తడిసిన దుప్పటి తీసి వేరొకటి వేసింది. రవి ఇంకా వెక్కుతూనే ఉన్నాడు.

"నేనేం తప్పు అన్నానమ్మా, నాన్న అలా కొట్టాడు?" అడిగాడు రవి మానసను.






వాడు అన్నది తప్పని ఎలా చెప్పాలో అర్థం కాలేదు మానసకు. దాన్ని పెద్ద విషయం కింద తీసుకుని ముందు ముందు వాడెలా ప్రవర్తిస్తాడోనన్న మరో భయం! వాడ్ని నిదానంగా సముదాయించి పడుకోబెట్టింది. పిల్లలిద్దరూ పడుకున్నాక హాల్లోకి వెళ్లింది భర్త పడక్కుర్చీలో పడుకుని నిద్రపోతున్నాడు.

"ఇదీ అసలు కథ! ఆయనకు నా బాధలతో బాధ్యతలతో పని లేదు. తనకు కావాల్సింది తనకు కావాలి అంతే! నేనెలా చస్తే తనకేం" అంది మానస, మౌనికతో.

"ఇలాంటి పరిస్థితులు మధ్యతరగతి సంసారాల్లో మామూలే! రవిని మీ అత్తగారు వాళ్ల గదిలో పడుకోబెట్టు" సలహా ఇచ్చింది మౌనిక.

"వాడు పడుకోడు. తాతగారు దగ్గుతుంటారంటాడు"

"అలా అయితే వాడికో టేబులు, కుర్చీ, ఓ ఫోల్డింగ్ కాట్ కొను. హాల్లో టేబులు, కుర్చీ వేయించు. వాడి చదువు కోసమేనని చెప్పు. చదువుకోవడం అయిపోగానే ఫోల్డింగ్ కాట్ వాల్చుకుని పడుకోమను. మీకు డిస్టర్బెన్స్ ఉండదు" సలహా ఇచ్చింది మౌనిక.

"వాడికి నా దగ్గర పడుకోవడమే అలవాటు" అంది మానస.

"ఈ అలవాట్లన్నీ మనం నేర్పేవే! వాడి కోసమే ఇంత డబ్బు ఖర్చు చేసి ఆ టేబుల్ వగైరా కొన్నట్టు చెప్పు. వాడికి, వాడి చదువుకు చాలా ప్రాముఖ్యం ఇస్తున్నట్టు వాడ్ని కన్విన్స్ చేస్తూ ఎలాగో నచ్చచెప్పు" అంది మౌనిక.

ఆ రోజు సాయంత్రం ఇంటికి వచ్చేటప్పుడు ఓ టేబుల్, ఫోల్డింగ్ కాట్ తీసుకుని వచ్చింది. అప్పుడే హాలులో టేబుల్, కుర్చీ వేసి, రవి రాగానే వాడి కోసం కొన్నట్టు చెప్పింది. వాడు చాలా సంతోషించి మానసకు "థాంక్స్" చెప్పాడు. ఆ రాత్రి రవి టేబుల్‌పైన లైట్ పెట్టుకుని శ్రద్ధగా చదువుకున్నాడు. చదువుకోవడం అయిపోగానే వచ్చి అమ్మ పక్కనే పడుకున్నాడు.

"అదేమిటి నాన్నా, అక్కడ మంచం వాల్చాను గదా నీ కోసం?" అడిగింది మానస. ఆశ్చర్యంగా శేఖర్ ఓరగా చూశాడు ఆమె వంక.

"అది కాదమ్మా, నేనొక్కడినే పడుకోవాలంటే భయమేస్తోందే, నేను నీ దగ్గరే పడుకుంటానమ్మా" అన్నాడు రవి.

గతుక్కుమన్నారు శేఖర్, మానసలిద్దరూ. ఏదో అనబోయిన భర్తను కళ్లతోనే వారించింది మానస.

రవిని దగ్గరకు తీసుకుని చెప్పింది. "చూడు రవీ, నువ్వు పెద్దవాడివి అవుతున్నావు. పెద్ద క్లాసులోకి వస్తున్నావు. ఇంకా చిన్నవాడివి కావు. ఈ పిచ్చి భయాలేంటి? ఇవన్నీ అర్థం లేని భయాలు. బాగా చదువుకోవాలి. మంచి ఉద్యోగంలో చేరి, నీ గొప్పదనం నిరూపించుకోవాలి. తెలిసిందా?" అంది.

రవి మాట్లాడలేదు.

"పోనీ, కొన్నాళ్లు నాన్న నీ దగ్గర పడుకుంటారు సరేనా?" అడిగింది.

శేఖర్ మానస వైపు గుర్రుగా చూశాడు. ఇంతలో రవి "సరేనమ్మా, నేను చదువుకుంటున్నంత సేపు నాన్నను పడుకోనీ, తర్వాత నువ్వు వచ్చి పడుకో నా

## సెలీనా స్టైల్

సెక్సీ సుందరి సెలీనా జైట్లీ ఈమధ్య తను ఎక్కడ షూటింగ్‌లో వున్నా యూనిట్ వాళ్లని తెగ ఆకర్షిస్తోందిట. ఎలాగంటారా? తను ప్రయాణించే వానిటీ వాన్‌లో టాటా స్కై సెట్‌ని అమర్చుకుందిట. దీంతో టీవీ చానళ్లన్నీ ఎంచక్కా క్లియర్‌గా వస్తాయిట ఎక్కడైనా. ఏమాత్రం ఖాళీగా దొరికితే చాలు, టీవీ చూస్తూ కూర్చుంటుందిట సెలీనా. ఆమెతో పాటే ఖాళీగా వున్న యూనిట్ వాళ్లకీ మంచి కాలక్షేపంగా వుంటోందిట. ఎలాగోలా తనదైన స్పెషాలిటీతో జనాల్లో గుర్తింపు తెచ్చుకుంటోంది సెలీనా.

"పక్కనో" అన్నాడు.

శేఖర్, మానసలిద్దరూ మొహాలు చూసుకున్నారు. "సరేలే చాలా రాత్రి అయ్యింది, రేపాలోచిద్దాం పడుకో" అంటూ రవికి దుప్పటి కప్పింది.

ఉదయం వంటింట్లో హడావుడి పడుతున్న మానసకు మామగారి మాటలు వినిపించాయి. "శేఖరం, రేపు నేనూ, మీ అమ్మా, మా చెల్లాయి వాళ్లింటికి వెళ్లి వస్తాం. మానసకు ఎల్లుండి సెకెండ్ సాటర్డే. సెలవే కదా! ఆదివారం రాత్రికి తిరిగి వచ్చేస్తాం!"

"ఇప్పుడు హఠాత్తుగా అత్తయ్యా వాళ్లింటికి ఎందుకూ? అంతగా మీకు చూడాలనిపిస్తే, అత్తయ్యకు ఫోన్ చేస్తాను. ఇక్కడికే రమ్మని!" అన్నాడు శేఖర్.

"ఎప్పుడూ వాళ్లే వచ్చి వెడుతున్నారు. ఈసారి మేము వెళ్లి వద్దామని. ఒంట్లో ఓపిక ఉన్నప్పుడే నాలుగిళ్లకు వెళ్లి రావాలి. ఆ తర్వాత ఎలాగూ తిరగలేం!"

"సరే నాన్నా, మీ ఇష్టం" అన్నాడు శేఖర్.

ఆ శనివారం శేఖర్, మానసలిద్దరూ తమ మనసుల్ని విప్పి మాట్లాడుకున్నారు. అనుకోకుండా లభించిన ఏకాంతాన్ని తనివితీరా అనుభవించారు. ఆదివారం సాయంత్రం పిల్లలు నెక్లెస్‌రోడ్డుకు వెడదామనడంతో ఆ సాయంత్రం సర్దాగా గడిపేశారు. ఈమధ్య కాలంలో ఎన్నడూ భర్త తనతో, పిల్లలతో ఇంత హుషారుగా ఉండడం ఎరగని మానస చాలా సంతోషించింది.

"ఇప్పుడు ఇంటికెళ్లి ఏం వండుతావు లెద్దూ" అంటూ శేఖర్ తిరిగి వచ్చేటప్పుడు అందర్నీ హోటల్‌కి తీసుకెళ్లాడు. అక్కడ భోజనాలు చెయ్యబోతూ తల్లీదండ్రి కనిపించేసరికి ఆశ్చర్యపోయాడు.

"మీరు అత్తయ్యా వాళ్లింటికి వెళ్లలేదా?" అడిగాడు తండ్రిని.


"సాయంత్రమే వచ్చేద్దామని ఇంటికి ఫోనుచేస్తే, మీరు లేరు" ఏదో సినిమాకు వెళ్లి ఉంటారు, భోజనం చేసేసి వెడితే ఇబ్బంది ఉండదని ఇక్కడికొచ్చాం" అన్నాడు తండ్రి. అందరి భోజనాలు అవగానే రెండు ఆటోల్లో ఇంటికి చేరుకున్నారు. పిల్లల్ని మానస పడుకో బెడుతుండగా తండ్రి గదిలోకి వెళ్లాడు శేఖర్.

"నాన్నా, నిజంగా మీరు, అత్తయ్యా వాళ్లింటికి వెళ్లారా, లేదా?" అడిగాడు.

"వెళ్లామురా! అయితే ఇవాళ పొద్దున్నే బయల్దేరి కాసేపు ఎక్కడికన్నా వెడదామని ఆలోచన వచ్చింది. ఇంటికేనని చెప్పి వచ్చాం. అత్తయ్యతో మాత్రం నేనూ, మీ అమ్మ ఉమ్మడి కుటుంబంలో బాధ్యతలన్నీ నెత్తిన వేసుకుని, మాకంటూ స్వంతం ఏదీ లేకుండా జీవితమంతా గడిపేశాం. మీ అమ్మ ఏనాడూ నోరెత్తి ఇది కావాలని అడగలేదు. ఇవాళ అనుకోకుండా ఇలా బయటకు వచ్చాం. మీ అమ్మను ఒక హోటల్‌కు తీసుకెళ్లడమన్నది ఇదే మొదటిసారి. అప్పటికప్పుడు అనుకుని చేసిందిది. నువ్వు ఏదో ఊహించుకుని బాధపడకు. నీకో విషయం చెప్పాలి. మన మధ్యతరగతి సంసారాల్లో సమస్యలు, ఇబ్బందులు ఎప్పటికీ ఉండేవే. ఇవి ఒక రకంగా మన ఇళ్లల్లో పరదాల్లాంటివి. లోలోపల మనం కోరుకునేవి నెరవేరకుండా ఇవి తెరకడతాయి. ఈ పరదాలు తొలగించుకుని అప్పుడప్పుడూ బయటకు రావడం అవసరం. మన సుఖసంతోషాలు మన చేతుల్లోనే ఉన్నాయి. చిన్న చిన్న సరదాలు, సంతోషాలు దూరం చేసుకుని, జీవితం నరకం చేసుకోవడం తెలివితక్కువతనం. నువ్వు, మీ ఆవిడా కూడా ఆఫీసులకు సెలవు పెట్టి, ఓ నాలుగు రోజులు ఎటైనా వెళ్లి హాయిగా గడిపి రండి"

"అలాగే" అని తలవొంచుకుని వచ్చేశాడు శేఖర్.

☆






## మీనా మారేజ్

మొత్తానికి మీనా పెళ్లికూతురవుతోంది. ఇప్పటికే 33 ఏళ్ల వయసు, ఇంకా ఆలస్యమైతే బాగోదని కాబోలు వాళ్లింట్లో వాళ్లు సీరియస్‌గానే సంబంధాలు చూసారు. బెంగుళూరుకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ని వచ్చే జులైలో పెళ్లాడబోతోంది మీనా. చాలా కాలంగా మీనా పెళ్లి గురించి వార్తలు వినిపిస్తూనే వున్నాయి. ఇటు సినిమా అటు టీవీ కెరీర్ కూడా అంతంతమాత్రంగానే వుండడంతో వివాహం చేసుకుని సెటిల్ కావడం బెటరనే నిర్ణయానికొచ్చింది మీనా. పెళ్లికూతురవుతున్న మీనాకి శుభాకాంక్షలు చెబుదాం.